# RAF SECTOR

## NEWS CLIP

23/03/19

TO SERVE HUMANITY WITH SENSITIVE POLICING

**Sakshi (Kadapa,AP.)**

# సీఆర్‌పీఎఫ్ బలగాల కవాతు



కవాతు నిర్వహిస్తున్న సీఆర్‌పీఎఫ్ బలగాలు

ప్రొద్దుటూరు క్రైం : వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం సాయంత్రం సీఆర్‌పీఎఫ్ బలగాలతో కలిసి స్థానిక పోలీసు అధికారులు కవాతు నిర్వహించారు. వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ వద్ద నుంచి రామేశ్వరం రోడ్డు, మిట్టమిడివీధి, వినాయకనగర్, ఆర్ట్స్ కాలేజి రోడ్డు తదితర ప్రాంతాల్లో కవాతు కొనసాగింది. కార్యక్రమంలో వన్‌టౌన్ సీఐ రామలింగమయ్య, త్రీటౌన్ సీఐ జయానాయక్, ఎస్‌ఐ నారాయణయాదవ్, వన్‌టౌన్, బ్లూకోల్ట్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## Sakshi (Kadapa,AP.)

# పోలీసు బలగాల కవాతు



రాజుపాళెంలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

## Andhra Jyoti (Kadapa,AP.)

# ప్రతి ఓటరు నిర్భయంగా ఓటు వేయండి

వీరపునాయునిపల్లె, మార్చి 22: ఓటు హక్కు కలిగిన ప్రతి ఓటరు ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేయాలని కడప డీఎస్పీ మాసుంబాష అన్నారు. శుక్రవారం సాయంత్రం మొయిళ్లచెరువు, ఎన్.పాలగిరి, వీరపునాయునిపల్లె గ్రామాల్లో గ్రామస్తులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఓటర్లకు పోలీసులు రక్షణ కవచంగా ఉంటారని, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చర్యలు చేట్టామని తెలిపారు. డీఎస్పీ ఆధ్వర్యంలో 50మంది కేంద్ర బలగాల పోలీసులతో మొయిళ్లచెరువు గ్రామంలో స్పెషల్ పార్టీ పోలీసులు, సిబ్బంది కలిసి భారీఎత్తున పోలీసు కవాతు నిర్వహించారు. ఆయుధాలు ధరించి పురవీధుల్లో తిరుగుతూ మేమున్నామంటూ ప్రజలకు భరోసా ఇచ్చారు. ఎర్రగుంట్ల సీఐ కొండారెడ్డి, వీఎన్ పల్లె ఎస్ఐ కృష్ణయ్య, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



మొయిళ్లచెరువు గ్రామంలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

Eenadu (Kadapa,AP.)

# ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణ

**చిన్నశెట్టిపల్లె (రాజుపాళెం):** ఎన్నికల సందర్భంగా మండలంలోని గ్రామాల్లో ఎలాంటి ఘటనలకు ఆస్కారం కల్పించవద్దని సీఐ భాస్కరగౌడ్ తెలిపారు. శుక్రవారం సెంట్రల్ పోలీసు దళాలతో మండలంలోని చిన్నశెట్టిపల్లె, అర్కటవేముల, పర్లపాడు, రాజుపాళెం వీధుల్లో కవాతు నిర్వహించారు. కార్యక్రమంలో సీఆర్పీ అసిస్టెంట్ కమాండర్ ఎస్సై లక్ష్మీప్రసాదురెడ్డి తదితరులు ఉన్నారు.



సీఐ భాస్కరగౌడ్ ఆధ్వర్యంలో కవాతు చేస్తున్న పోలీసులు

# ప్రశాంతంగా ఎన్నికలు జరగాలి

**సింహాద్రిపురం, న్యూస్‌టుడే:** ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఎన్నికలు సజావుగా జరిగేందుకు ప్రజలంతా సహకరించాలని డీఎస్పీ క్రిష్ణన్ కోరారు. శుక్రవారం కసనూరు, దిద్దేకుంట, సింహాద్రిపురం గ్రామాల్లో పోలీసు కవాతు నిర్వహించి ప్రజలకు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో సీఐ రమణ, ఎస్ఐ సంజీవరెడ్డి పోలీసులు పాల్గొన్నారు.



ప్రజలకు సూచనలు ఇస్తున్న డీఎస్పీ క్రిష్ణన్

Andhra Jyoti (Kadapa,AP.)

# సింహాద్రిపురంలో పోలీస్ కవాతు

సింహాద్రిపురం, మార్చి 22 : మండల కేంద్రమైన సింహాద్రిపురంలో శుక్రవారం సాయంత్రం పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ కవాతు జమ్మలమడుగు డీఎస్పీ కృష్ణన్, కొండాపురం సీఐ వెంకటరమణ పర్యవేక్షణలో స్థానిక ఎస్ఐ సంజీవరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. సింహాద్రిపురంతో పాటు ఫ్యాక్షన్ గ్రామాలైన కసనూరు, దిద్దెకుంట్ల గ్రామాల్లో పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల దృష్ట్యా ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు, అలాగే ఓటరుకు ఎలాంటి భయం లేకుండా వారు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలీసు బలగాలు రక్షణ ఇవ్వడం జరుగుతుందని ప్రజలు తెలుసుకునేదుకే ఈ కవాతు నిర్వహించడం జరుగుతోందన్నారు. అలాగే ఎన్నికల దృష్ట్యా ఎలాంటి గలాటాలు, కొట్లాటల జోలికి పోతే ఎంతటి వారైన చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సంజీవరెడ్డి, పోలీసు సిబ్బంది, పారామిలటరీ సిబ్బంది పాల్గొన్నారు.



కసనూరులో పోలీస్ కవాతు

Rashtriya Sahara (New Delhi)



नगांव (असम) : लोकसभा चुनाव के मद्देनजर तैनात सुरक्षा बल के जवान।

Scanned with CamScanner

# Photos of Deployment/ Fam-Ex Of RAF









**सी0आर0पी0एफ0 सदा अजेय, भारत माता की जय।**